



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

మంగళవారం 27 - మే - 2025 : పేజీలు 8


## ఉప ముఖ్యమంత్రికి ఘన స్వాగతం



ఉపముఖ్యమంత్రికి స్వాగతం పలుకుతున్న కేశవులు

**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 26 )**
తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో 200 వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భూమి పూజ, 12 కోట్లతో నిర్మించే సబ్ స్టేషన్ నిర్మాణం పనులకు సోమవారం ముఖ్యఅతిథిగా హాజరవుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్కకు ఆమనగల్లు లో మాజీ సర్పంచ్ గుర్రం కేశవులు ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో గల ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కె ట్ నిర్మాణం పనులను పూర్తి పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కి కేశవులు విజ్ఞప్తి చేశారు. స్వాగతం పలికిన వారిలో నాయకులు తెలగమల జగన్, కృష్ణ నాయక్, శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

### వాస్తవికతను పరిశీలించి
## సర్వే నివేదికను అందజేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 26 ) :** క్షేత్రస్థాయిలో వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం మద్గుల్ చిట్టంపల్లి లోని డిపిఆర్సి భవనంలో 50 రోజుల పని దినాల్లో లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణనిచ్చే కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టానికి అనుగుణంగా భూముల సర్వే నిమిత్తం శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మొదటి విడతలో మిగతా 3లో

## మంబాపూర్ పెద్ద చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

- పత్తాలేని ఇరిగేషన్ అధికారులు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకునే రెవెన్యూ అధికారులు
- అక్రమ మట్టి దళారులకు అడ్డాలుగా మారిన చెరువులు

8 లో

## కట్టల మాటున అక్రమ కట్టడాలు

- మేము మోనార్కులం మేము అనుమతి లేకున్న నిర్మిస్తాం
- మేడ్చల్ పురపాలక సంఘంలో జోరుగా అక్రమ నిర్మాణాలు
- ముడుపుల కోసమే మౌనం
- పట్టించుకోని టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి
- ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే
- టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పర్యవేక్షణ కరువు
- రాధాకృష్ణరెడ్డి మేడ్చల్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్గా ఉన్నన్ని రోజులు ప్రభుత్వ ఆదాయానికి గండే !

సామాన్యుడు చిన్న ఇల్లు కట్టుకుంటే సవాలక్ష నిబంధనలు పెట్టే అధికారులు... బడా బాబుల అక్రమంగా భారీ భవనాలు నిర్మిస్తున్న సంబంధిత టౌన్ ప్లాన్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి కన్నెత్తి చూడడం లేదని పలువురు మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకోవాల్సిన అధికారులు వాటి జోలికి వెళ్లాలంటే జంకుతున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పదుల సంఖ్యలో పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. జీ ప్లస్ 2కి అనుమతులు తీసుకొని ఎలాంటి నిబంధనలు పాటించకుండా రోడ్డుని సైతం ఆక్రమించుకొని సెల్లార్లను తవ్వి జీ ప్లస్ 4, జీ ప్లస్ 5, అక్రమ అంతస్తులపై పెంట్ హౌస్ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ క్రమంలో అక్రమ నిర్మాణాలు జోరు కొనసాగుతుంది. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి నిర్మిస్తున్న అక్రమ భవన నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత శాఖ అధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.






**మేడ్చల్, మేజర్ న్యూస్ ( మే 26) :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని పలువురు మాజీ కౌన్సిలర్ల ఇలాకాలో అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ లు యదేచ్ఛగా నిర్మిస్తున్నప్పటికి మేడ్చల్ పురపాలక సంఘం టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్ల మిగతా 3లో



### ప్రభుత్వం నక్సల్స్‌తో
## శాంతి చర్చలు జరపాలి

- జనసేవా ధళ్ కార్యకర్తలు ఎర్రదండు, ఉద్యమాన్ని రక్షించుకోవాలి
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ

**చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 26) :**
నక్సల్స్ తూటాలు, ప్రభుత్వ తూటాలతో సమస్యలు పరిష్కారం కావని, నక్సల్స్‌తో శాంతి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించుకోవాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.నారాయణ అన్నారు. చేవెళ్లలో సత్యసాయి గ్రామర్ హై స్కూల్‌లో వారం రోజుల పాటు జరిగే జనసేవాదళ్ రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... నక్సలిస్టులను అంతం చేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం సరికాదని, చర్చల ద్వారా సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. సీస్‌ఫైర్ తక్షణమే ప్రకటించి నక్సలైట్లతో శాంతిచర్చలు జరపాలన్నారు. నక్సలైట్ల సమస్యలు ఒక సైద్ధాంతిక రాజకీయ సమస్యగా చూడాలే కానీ తీవ్రవాద సమస్యగా పరిగణించకూడదన్నారు. ప్రభుత్వంతో చర్చలు జరపడానికి తాము సిద్ధమని నక్సలైట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదన్నారు. ఉగ్రవాద సమస్యను చర్చలతో పరిష్కరించిన కేంద్రం మన దేశపౌరులైన నక్సలైట్లను అంతమొందించాలనే ఉద్దేశ్యంతో ముందుకె ళ్తుండడం బాధాకరమన్నారు. దేశవ్యాప్తంగా 50వేల జనసేవాదళ్ కార్యకర్తల ను తయారు చేయనున్నట్లు, జనసేవాదళ్ కార్యకర్తలు ఎర్రదండును, ఉద్యమా న్ని రక్షించుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం జనసేవాదళ్ ఉద్దేశ్యమన్నారు. యువతలో సామాజిక చైతన్యం పెంపొందించడం, ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం కల్పించడం, మిగతా 3లో

# నంది హిల్స్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తా..

**పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి**





బాలాపూర్ మేజర్ న్యూస్(మే 26): నంది హిల్స్ కాలనీ సమస్యలన్నీ అతి త్వరలోనే పరిష్కరిస్తానని తెలంగాణ పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ కాలనీలో టి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా తోపాటు కాంగ్రెస్ నేతలు సోమవారం పర్యటించారు. కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. మీ సమస్యలన్నీ అతి త్వరలోనే పరిష్కరిస్తానని తెలంగాణ పట్టణ మౌలిక అభివృద్ధి సంస్థ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తెలిపారు. కాలనీలో పర్యటించి రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అతి త్వరలో తన సొంత కార్పొరేషన్ నిధులతో నంది హిల్స్ కాలనీ మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. నా సొంత నిధులతోని రోడ్లు డ్రైనేజీ నిర్మాణం కోసం 6 కోట్లు, పార్కుల అభివృద్ధి కొరకు రెండు కోట్ల బడ్జెట్ ను మంజూరు చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏడు దొడ్ల సురేందర్ రెడ్డి, పదవ వార్డు మాజీ కార్పొరేటర్ ముద్దా పవన్ కుమార్, సిద్దాల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్లా, సురేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పల్లెపాడు పాండు గౌడ్, సూర్యనారాయణ, ఎం సూర్యనారాయణ, నంది హిల్స్ అధ్యక్షులు చల్లా సురేందర్ రెడ్డి, సెక్రటరీ కృష్ణారెడ్డి, కమిటీ పెద్దలు మిడిల్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా శేఖర్ రెడ్డి, సెక్రటరీ రఘు మారెడ్డి, కమిటీ పెద్దలు, నంది హిల్స్, సెక్రటరీ నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నక్సల్స్‌తో శాంతి చర్చలు జరపాలి



**మొదటిపేజీ తరువాయి...** సామాజిక సేవను ప్రోత్సాహించాలనే ఉద్దేశ్యంతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి హేమంతారావు, జనసేవ రాష్ట్ర కన్వీనర్ పంజాల రమేష్, గోశిక మోహన్, మారుపాక అనిల్‌కుమార్, శంకర్, ఏఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ధర్మేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్‌రావు, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కె.రామస్వామి, రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ప్రభులింగం, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యానారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, నాయకులు మక్బుల్, అంజయ్య, సుభాన్‌రెడ్డి, సుధాకర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల మంజూరుతో నిరుపేదల జీవితాల్లో వెలుగులు

**– మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో పదేండ్ల కాలంగా డబుల్‌బెడ్ రూం ఇండ్ల కొరకు ఎదురుచూసి నిరాశకు గురైన నిరుపేదలంతా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేస్తుండడంతో ఇండ్లులేని పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నట్లు మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి అన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, మాజీ జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డిల చొరవతో మాడ్గుల మండలానికి 504 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా కొత్తబ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పేదలకు 10 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ మేరకు సోమవారం కొత్త బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి కార్యాలయం ఎదుట ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పంచాయతి కార్యదర్శి సాయి, కాంగ్రెస్ నాయకులు బొమ్ము నాగయ్య, ఇందిరమ్మ కమిటి సభ్యులతో కలిసి జోజిరెడ్డి లబ్ధిదారులకు ప్రొసిడింగులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త బ్రాహ్మణపల్లి గ్రామంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సిసి రోడ్లు, అంతర్గత మురుగుకాల్వల నిర్మాణం పూర్తిచేయడం జరిగిందని, అంతేగాకుండ గ్రామస్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని హైమాస్ట్ లైట్‌ను



**లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపిణీ చేస్తున్న మాజీ కోఆప్షన్ సభ్యులు జోజిరెడ్డి**

ఏర్పాటుచేయడం జరిగింద న్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డిని సంప్రదించి తొందరలోనే హైమాస్ట్ లైట్‌తో పాటు ఆయా అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారులంతా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు నిర్ణీత స్థలం, కొలతతోనే ఇండ్లు నిర్మించుకొని విడతల వారీగా 5లక్షల రూపాయల బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కటిక అనురాధ, నీరుడు అరుణ, జడ్డు జయమ్మ, జమిటి క పుణ్యమ్మ, బోదాసు సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ నక్షను అందించి రైతుల సమస్యను పరిష్కరించాలి

**● డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్**

**● కలెక్టర్, ఏడి సర్వేయర్‌లకు వినతిపత్రం**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 26): గ్రామ నక్షను అందించి రైతుల సమస్యను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ పొట్టి ఆనంద్ కోరారు. కందుకూరు మండలం గఫూర్‌నగర్ గ్రామానికి నక్ష ( మ్యాప్) ఇవ్వాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి, ఏడీ సర్వేయర్‌లకు వినతిపత్రం అందించారు. రైతులు జిల్లా కలెక్టర్, ఎడి సర్వేయర్‌లకు వినతిపత్రం అందజేస్తూ...మా గ్రామానికి నక్ష లేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 1997లో సర్వే నిర్వహించడం జరిగిందని కానీ నేటికి కార్యరూపం దాల్చలేదన్నారు. రైతులు పంటఋణాలకై బ్యాంక్ లోన్‌లకు వెళితే గ్రామ మ్యాప్ అడుగుతున్నారని విన్నవించారు. భూములు క్రయ విక్రయాలు జరుపుకోవడానికి నక్ష తప్పనిసరి అయ్యిందన్నారు. గత 28 సంవత్సరాల నుండి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, సర్వే నిర్వహించి మ్యాప్‌ను అందించి రైతులకు న్యాయం చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు గ్రామ రైతులు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో ఈర్లపల్లి జోసెఫ్,దైవానంద్,దేవానంద్, దయాకర్,తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రుడు కొప్పుల శివ వైద్యానికి రూ. 28వేల ఆర్థిక సహాయం

**◆ సుద్ధపల్లికి చెందిన కొప్పుల శివ ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి పడి గాయాలు – పయనీర్ ఆసుపత్రిలో చికిత్స ◆ శివ వైద్యానికి తోడ్పాటునిచ్చిన బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, గ్రామనాయకులు**

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26):**

మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన కొప్పుల యాదయ్య కుమారుడు శివ ఇటీవల ప్రమాదవశాత్తు బైక్‌పై నుండి కిందపడి తీవ్ర గాయాలకు గురికావడంతో కుటుంబీకులు అతన్ని హైద్రాబాద్ వనస్థలిపురం పయనీర్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న సుద్ధపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్ క్షతగాత్రుడైన శివ వైద్యానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అదేవిధంగా శివ గాయపడ్డ విషయాన్ని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, తలకొండపల్లి మాజీ జడ్‌పిటిసి, మిషన్‌భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు వివరించారు. దీంతో స్పందించిన ఆయన తన ట్రస్ట్ ద్వారా శివ వైద్యానికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్ తెలిపారు. అదే విధంగా కొప్పుల శివ వైద్యానికి గ్రామానికి చెందిన పందుల మహేష్‌గౌడ్ 5వేల రూపాయలు, కొప్పుల శ్రీరాములు గౌడ్ 5వేల రూపాయలు, కొప్పుల మహేష్ 3వేల రూపాయలు మొత్తంగా 28వేల రూపాయలను సోమవారం పందుల సురేష్, క్షతగాత్రుడి సోదరుడు కొప్పుల మహేష్‌లతో కలిసి పయనీర్ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రుడిని పరామర్శించి అతని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామాధ్యక్షులు శివకుమార్‌గౌడ్ వివరించారు. ఈ సందర్భంగా శివ త్వరగా కోలుకునేలా మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరినట్లు ఆయన తెలిపారు.



క్షతగాత్రుడి కుటుంబీకులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న శివకుమార్‌గౌడ్



ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కొప్పుల శివ

# కాటమోని సుదర్శన్ గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 26): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జనప్రియ విలాస్ లో నివాసం ఉండే స్వర్గీయ కాటమోని సుదర్శన్ గౌడ్ దశదినకర్మ కార్యక్రమం సోమవారం నాడు జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని సుదర్శన్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్ణ గంటి అర్జున్, పెద్ద బావి ఆనంద రెడ్డి, శ్రీనివాస్ రాజ్, పెద్దబావి శ్రీనివాసరెడ్డి,గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ధర్మకర్తగా కొండ్ర సంతోష్ కుమార్

బాలాపూర్ మేజర్ న్యూస్(మే 26):తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీ కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ధర్మకర్త కొండ్ర సంతోష్ కుమార్. శ్రీ కర్మన్ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ధర్మకర్తగా నియమించిన సందర్భంగా వారి కార్యాలయంలో నరసింహారెడ్డి ని కలిసి పూల బొకే అందజేశారు. వారికి చల్లా నరసింహారెడ్డి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బైగళ్ళ బాలమణి, అంబేద్కర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బైగళ్ళ ఓంప్రకాష్, నాయకులు రెడ్డి, సొంతే స్వామి, దండు యాదయ్య, బిక్షపతి, పరశురాం, తదితరులు ఉన్నారు.

# కట్టల మాటున అక్రమ కట్టడాలు






మొదటిపేజీ తరువాయి...

నిర్మాణాలు నిర్మించడంతో బిల్డర్లు రెచ్చిపోయి పురపాలక సంఘం అనుమతి లేకపోయినప్పటికి ఐదు అంతస్థులకు పైగా భవనాలు నిర్మిస్తున్నారు. బిల్డర్లు తమ అమౌంట్ ను ప్రైవేటు వ్యక్తుల నుంచి ఇల్లుకి ఇంత నిర్మిస్తాం, ఇన్ని ఫీట్లకు ఇన్ని డబ్బులు అవుతాయి. పురపాలక సంఘం అనుమతితో పని లేదని బిల్డర్లు భవన నిర్మాణ యజమానులను బుకాయించి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు సైతం తప్పడం లేదు. ముందుగా డబ్బులు తీసుకుని అక్రమ భవనాలు, అక్రమ గోడౌన్లు నిర్మిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పురపాలక సంఘం అనుమతి తీసుకున్న తర్వాతనే భవనాలు నిర్మించాలి. కానీ ఇవేమి లేకుండానే అక్రమ నిర్మాణదారులు ఇష్టానుసారంగా భారీ భవనాలను నిర్మిస్తున్నారు. అక్రమ భవనాలు నిర్మిస్తే కఠిన చర్యలు తప్పవని పురపాలక సంఘం అధికారులు హెచ్చరిస్తున్నప్పటికి బిల్డర్లు తమ ఇష్టానుసారంగా అక్రమ నిర్మాణాలను నిర్మిస్తున్నారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే ఇక చెల్లదు. మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో అనుమతి ప్రకారం ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే ఆ నిర్మా ణాలు నేలమట్టమే. గృహ నిర్మాణం అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లో అనుమతి రాకుంటే వచ్చినట్లు భావించి ఇళ్ల నిర్మాణం చేపట్టిన అక్రమ నిర్మాణదారులపై చర్యలు తీసుకోవాల్సిన సంబంధిత టౌన్ ప్లానింగ్ శాఖ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి మామూళ్ల మత్తులో జోగుతూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలకడంతో పురపాలక శాఖకు వారిగా ప్రభుత్వాదాయానికి వారే దగ్గరుండి గండి కొట్టిస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అయినా వీరిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పురపాలక శాఖ పరిధిలో గృహ నిర్మాణ అనుమతులను టీఎస్ బీపాస్ ద్వారా తీసుకుని ఆ తర్వాత నిర్మాణాలను చేపట్టాలని చట్టం తెలుపుతున్న టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డి అండదండలతో అవేమీ పట్టించుకోకుండా అనుమతులను తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. టీఎస్ బీపాస్ ద్వారా అనుమత్తి తీసుకోవాలంటే ప్లాటుకు సంబంధించిన అన్ని ధ్రువీకరణ పత్రాలు ఉంటే సత్వరమే సంబంధిత అనుమతులు ఇస్తారు. ఆర్ అండ్ బీ అధికారులు స్థలాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ సిబ్బంది ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేసి అన్ని సవ్యంగా ఉంటే పురపాలక శాఖ కమిషనర్ లాగిన్ కు పంపిస్తే సంబంధిత నిర్మాణానికి అనుమతి మంజూరు చేస్తారు. ఈ అనుమతి పొందిన మేరకే ఇంటి నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. అనుమతి పొందిన ప్లాన్ ప్రకారం కాకుండా చట్టవిరుద్ధంగా ఇళ్ల నిర్మాణం జరిగితే మూడు రోజుల్లోనే ఆ ఇంటి నిర్మాణం కూల్చి వేసి నిర్మాణ ఆస్తి విలువలో 25 శాతం భవన నిర్మాణం యజమాని నుంచి సంబంధిత శాఖ వసూలు చేస్తారు. ఎల్ఆర్ఎస్ అనుమతులు లేకుండా నిర్మాణం చేపడితే నిషేధిత ఆస్తి జాబితాల్లో దాన్ని చేర్చి విద్యుత్, నల్లా కనెక్షన్ తో పాటు ప్రభుత్వం కల్పిస్తున్న ఇతర సేవలను నిలిపివేస్తారు. ఇళ్లను తనిఖీ చేసేందుకు వెళ్లినప్పుడు అనుమతులు అతిక్రమించిన నిర్మిస్తే ఆ నిర్మాణానికి సంబంధించి ఫోటోలు తీసి వీడియో రికార్డు చేసి పంచనామా చేస్తారు. కానీ ఇవేమీ పట్టించుకోకుండా గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు రెండు అంతస్తులకు అనుమతి తీసుకుని అదనంగా రెండు, మూడంతస్తుల వరకు నిర్మాణాలు చేపడుతున్నారు. మాజీ కౌన్సిలర్లతో పాటు బిల్డర్లు, అక్రమ భవన అంతస్తులు నిర్మాణదారులు టౌన్ ప్లానింగ్ అధికారులను మచ్చిక చేసుకుని ఇష్టానుసారంగా అక్రమ భవనాలు నిర్మిస్తున్నారు. ఇప్పటికైన మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలో చేపడుతున్న అక్రమ భవన నిర్మాణాలు, గోడౌన్ లపై వెంటనే చర్యలు తీసుకోవడంతో పాటు మేడ్చల్ టౌన్ ప్లాన్ సూపర్వైజర్ రాధాకృష్ణారెడ్డిపై జిల్లా ఉన్నతాధికారులను క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పలువురు మేడ్చల్ పురపాలక సంఘం ప్రజలు కోరుతున్నారు.

# వాస్తవికతను పరిశీలించి సర్వే నివేదికను అందజేయాలి

మొదటిపేజీ తరువాయి...



వికారాబాద్ జిల్లాలో 151 మందికి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టంలో సర్వే నంబర్ల వారిగా సర్వేలు నిర్వహించి రైతుల ఇబ్బందిని తొలగించేందుకు లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా, ఎలాంటి తప్పిదాలకు తావునీయకుండా భూ సర్వే ప్రక్రియ కొనసాగించేందుకు సరైన శిక్షణను పొందాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ సమయంలో స్పష్టమైన అవగాహన కలిగి ఉండేలా అవగాహన కల్పించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం శిక్షణ పొందుతున్న సర్వేయర్లు భూభారతి చట్టంలోని భూ సర్వేలు నిర్వహించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. భూ వివాదాలకు సంబంధించిన భూముల జోలికి వెళ్లకుండా, ప్రభుత్వ భూములను కూడా గుర్తించాల్సిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణా సామాగ్రి కిట్లను కలెక్టర్ అందజేశారు. జిల్లా కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, శిక్షణ కార్యక్రమంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి కేశవ్, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# ప్రజల అర్జీలకు ప్రాధాన్యత

- ప్రజావాణిలో 76 ఫిర్యాదులు స్వీకరణ
- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



ఫిర్యాదులపై అధికారులకు అదేశాలిస్తున్న అదనపు కలెక్టర్..


**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్, (మే 26):** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 76 ఫిర్యాదులు అందినట్లు అదనపు కలెక్టర్ డీ. విజయేందర్ రెడ్డి తెలిపారు. డిఆర్ఓ హరిప్రియతో కలిసి ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "విభిన్న శాఖలకు చెందిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రతి అధికారి తక్షణ స్పందన చూపాలి. తీసుకున్న చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలి" అని తెలిపారు. ప్రజల సమస్యలు పెండింగ్‌లో పడకుండా వెంటనే పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ప్రతి వినతిపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వాలని, వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.



ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్..

# ప్రభుత్వ నిర్లక్ష్యం రైతులకు శాపంగా మారింది

- రైతులను నష్టపరిస్తే సహించేది లేదు
- వడ్ల కొనుగోలులో ప్రభుత్వం పూర్తిగా విఫలం
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు



అధికారులతో ఫోన్లో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 26)** ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులకు శాపంగా మారిందని రైతులను నష్టపరిస్తే సహించేది లేదని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ ఐకెపి సెంటర్ లో జరుగుతున్న ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోతున్న సమాచారన్ని తెలుసుకొని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు సోమవారం సందర్శించి అధికారులు వడ్లు తూకం చేయకుండా వాటిని మిల్లుకు పంపకుండా ఉండటం వల్ల వర్షలు కురిసి వడ్లు మొలక రావడం వల్ల రైతులు నష్టపోతున్నారని అన్నారు. అధికారులతో మాట్లాడి వెంటానే వడ్లు తూకం చేసి మిల్లులకు పంపకపోతే చర్యలు తీసుకోవడం తప్పని సరి అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు అరచేతితో రైతులకు వైకుంఠం చూపి, ప్రస్తుతం రైతులను మోసం చేస్తూ, 500 రూపాయలు పెంచుతా అన్న మాట నెరవేర్చకుండా ఉన్న వడ్లు కొనుగోలు చేయకపోవడం సిగ్గుచేటు అని ప్రస్తుతం ఇచ్చే 2320 రూపాయలు కూడా కేంద్ర ప్రభుత్వ నరేంద్రమోదీ ప్రకటించిన ధరనే అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్ ముదిరాజ్, బీజేపీ జిల్లా నాయకులు చంద్రలింగం, మోనాచారి, బిచ్చయ్య, మండల ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, బీజేపీ ఉపాధ్యక్షులు కొండా అంజి నాయకు రాతికింది రాజు, శ్రీనివాస్, శివ, సంతోష్, రైతులు చిన్నోజి, పెంటయ్య, నీల్య నాయక్, ఖయ్యూమ్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ప్రహ్లాద్ రావు

# అకాల వర్షానికి తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి



మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న బిజెపి నాయకులు.

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే26) అకాలవర్షాలకు తడిసి, మొలకెత్తిన ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేయాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి డిమాండ్ చేశారు. సోమవారం ఆమనగల్లు మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు బిజెపి ఆధ్వర్యంలో రైతులు, నాయకులు బైటాయించి ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ అధికారులు మొండి వైఖరి విడనాడి రైతుల పక్షాన నిలవాలని సూచించారు. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు, నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న జాప్యంతో ధాన్యం అకాల వర్షాలకు తడిసి మొలకెత్తినదనిఅందుకు ప్రభుత్వం బాధ్యత వహించాలని చెప్పారు. తడిసిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయకుంటే రైతుల పక్షాన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు హరిప్రసాద్ రాంపాల్ నాయక్ ,దుర్గయ్య విక్రం రెడ్డి, లక్ష్మణ్ ,నరసింహ కృష్ణ యాదవ్, శ్రీకాంత్ సింగ్ చెన్నకేశవులు, శ్రీధర్ ,రవి రాథోడ్ రైతులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో..... అంతకుముందు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మార్కెట్ యార్డు ఆవరణలో జాతీయ రహదారిపై మొలకెత్తిన ధాన్యాన్ని పారబోసి నిరసన తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేస్తున్న నాయకులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 26): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. సోమవారం మండలంలోని ముచ్చర్ల గ్రామంలో పంచాయతీ కార్యదర్శి



ఇంద్రాసేనారెడ్డి ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ముగ్గులు ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ నర్సింహ, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు బుడ్డోని సుధాకర్, ఉపాధ్యక్షుడు చేగూరి మల్లేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు రామకృష్ణారెడి యూత్ అధ్యక్షడు మేదరి అజయ్‌కుమార్, బూత్ కమిటీ సభ్యులు నిరంజన్ గౌడ్, కొత్తపేట సురేష్ గౌడ్, హరికృష్ణారెడ్డి, కె.మహేష్, ఊటు రాజు, బి,రవి, కె.బాలకృష్ణ, బి.శంకర్, ఎం.రవి, టి.శ్రీను లబ్దిదారులు పాల్గొన్నారు.

# ముగిసిన క్రికెట్ లీగ్ పోటీలు




క్రీడాకారులకు బహుమతులు అందిస్తున్న నిర్వహికులు

కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 26): మండల కేంద్రంలోని నవతరం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ లీగ్ సీజన్-5 క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. వైఎస్ఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమంలో నిర్వహికులు విజేతలకు బహుమతులు అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..... శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొం దించేందుకు క్రీడలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలకు యువత ముందుండాలని, యువకులను ప్రోత్సహించడానికి సహయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సూచించారు.నవతరం యూత్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపడుతామని అధ్యక్షుడు మంచన రాజశేఖర్ గుప్తా తెలిపారు. మొదటి బహుమతి దోని టీమ్‌కు సౌడపు శేఖర్ గౌడ్ 30 వేల రూపాయలు నగదు అందించగా, రెండవ బహుమతి తాళ్ల అఖిల్(సోను) టీమ్‌కు డిల్లీ కృష్ణ ముదిరాజ్ 17 వేల రూపాయల నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, నిరంజన్, ఎండి.అజీజ్, వెంకటేష్, శివ గౌడ్,సోను, శ్రీనివాస్ గౌడ్, నాయకులు బొక్క సంజీవరెడ్డి, ఖదీర్, రవిందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి నిర్వహకులు మల్లేష్, వంశీ, మహేందర్, టీల్లు, నాగార్జున,శ్యామ్ బాబు, సల్మాన్, ముఖీం, భాషి, శ్రీధర్, శ్రవణ్, జగదీష్, యువకులు పాల్గొన్నారు.

# శంకర్‌పల్లి నుండి ఫత్తేపూర్ రోడ్డును బాగు చేయించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 26) :
శంకర్‌పల్లి నుండి ఫత్తేపూర్ వెళ్లే రోడ్డు బాగుకోసం నాయకులు, అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్.నరేష్‌కుమార్ సోమవారం ప్రజాదర్బార్‌లో ఫిర్యాదు చేశారు. శంకర్‌పల్లి మున్సిపల్ నుండి ఫత్తేపూర్ వరకు ఏర్పడిన గుంతలను పూడ్చడంలో నాయకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని, రోడ్డును బాగు చేయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# విజయలక్ష్మి మృతదేహాన్ని అప్పగించాలి

- శవాలకు కూడా హక్కులు ఉంటాయి
- ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 26): కగార్ ఆపరేషన్‌లో బాగంగా ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన విజయలక్ష్మి అలియాస్ భూమిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం షాద్‌నగర్ పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మృతిచెందిన మావోల శవాలను కుటుంబ సభ్యులకు అప్పచెప్పకపోవడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కుటుంబ సభ్యులు చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా ఆసుపత్రి వద్ద శవాల కోసం నాలుగు రోజులుగా వేచిచూస్తున్నా కేంద్ర, చత్తీస్‌గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నాయన్నారు. మృతిచెందిన మావోయిస్టుల కుటుంబాల పట్ల అక్కడి పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారని, పూటకో మాట చెబుతూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. అంబులెన్స్ డ్రైవర్లను బెదిరిస్తూ వారి వాహనాలను సీజ్ చేస్తామని, లైసెన్సులు రద్దు చేస్తామని భయబ్రాంతులకు గురిచేయడ ం బావ్యం కాదన్నారు. మార్చురీలో ఉన్న శవాలకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఉండటంతో అవి పూర్తిగా కుల్లిపోయినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారని, కావాలనే మావోయిస్టు మృతదేహాలకు కనీస గౌరవం ఇవ్వడం లేదని వాపోయారు. హైకోర్టు ఉత్తర్వులను సహితం అక్కడి ఎస్పి బేఖాతరు చేస్తున్నాడన్నారు. మావోల మృతదేహాలను తెలంగాణ, ఆంద్ర ప్రాంతాలకు తరలిస్తే శాంతిబద్రతల సమస్య తలెత్తుతుందని అక్కడే ఖననం చేయాలని పోలీసులు చెప్పడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. శవాలకు కూడా హక్కులు ఉంటాయనే విషయాన్ని పోలీసులు, ప్రభుత్వాలు గుర్తు పెట్టుకోవాలన్నారు. కగార్ ఆపరేషన్‌ను వెంటనే నిలిపివేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిరుపతయ్య, కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్, గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ నాయక్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు అర్జునప్ప, పాలమూరు అద్యయన వేదిక కన్వినర్ రవీంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా దృక్పదంతో ఆలోచించచండి

## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మేజర్‌న్యూస్(మే 26) :**
మృతిచెందిన మావోయిస్టు విజయలక్ష్మి మృతదేహాన్ని చత్తీస్‌గడ్ ప్రభుత్వం మానవతా దృక్పదంలో ఆలోచించి వారి కుటుంబ సభ్యులకు అందించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కోరారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్‌లో తన నియోజకవర్గానికి చెందిన సాయిలుగౌడ్ కమార్తె మృతిచెందగా ఆమె మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు నాలుగురోజులుగా ఎదురుచూస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. చివరి సారిగా హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కోసం ఆ కుటుంబానికి అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని మీడియా ద్వారా కోరారు. నక్సలిజాన్ని తెలంగాణ ప్రభుత్వం సామాజిక కోణంలో మాత్రమే చూస్తుందని కాని శాంతి బద్రతల సమస్యగా పరిగణించబోమని ఇటీవలే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారన్నా రు. సామాజిక కోణంలో ఆలోచన చేసి మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించాలన్నారు. నియోజకవర్గానికి చెందిన విజయలక్ష్మి చత్తీస్‌గడ్ ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన విషయం తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయినట్లు తెలిపారు. యువత ఉన్నత చదువులు చదువుకుని హింసా మార్గంలో నడవద్దని దాని మూలంగా వచ్చే ప్రతి ఫలం కుటుంబ సభ్యులను పూర్తిగా కలచివేస్తుందన్నారు. ఏ పోరాటాలైనా ప్రజాస్వామ్య బద్ధంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

# పేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...

- ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
- కుల్కచర్లలో 391 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత
- అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా మంజూరు చేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 26)**
పేద ప్రజల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 391 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి పేదోడికలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తామన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అని మాటలు చెప్పడమే తప్ప చేతల్లో చూపియలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామిని నెరవేరుస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని సంక్షేమ కార్యక్రమాలు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్నా యని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బొలుసాని భీంరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, పాంబండ ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మురళీధర్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ సత్య హరిచంద్ర, అంజిలయ్య గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, ఎల్లయ్య, రామచంద్రయ్య, రాంచందర్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు రవీందర్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, పార్టీ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు సమయపాలన పాటించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్


ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ ( మే 26 ): ప్రజావాణికి హాజరయ్యే జిల్లా అధికారులు సమయపాలన పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, ఆర్డిఓ వాసు చంద్ర లతో కలసి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ప్రజల నుండి జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులు సమయపాలన పాటిస్తూ తమ సిబ్బంది కూడా కార్యాలయ సమయానికి హాజరు అయ్యేవిధంగా మార్గదర్శకాలను చించాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిశీలించి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ, భూ సర్వే, పౌరసరఫరాలు, హౌసింగ్, పెన్షన్లు, గ్రామీణ, పోలీస్, పంచాయతీ రాజ్ కు సంబంధించి (125) అర్జీలు వచ్చాయి. ప్రజావాణిలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# శామీర్‌పేటలో 146 లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ప్రారంభం

- 52 రోజుల శిక్షణకు శ్రీకారం
- సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రారంభించిన అదనపు కలెక్టర్ డి.విజయేందర్ రెడ్డి


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్


సర్వేయర్‌లకు సూచనలు ఇస్తున్న అదనపు కలెక్టర్..

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే 26):**
జిల్లాలో కొత్తగా నియమితులైన 146 మంది లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ప్రారంభమైంది. శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి హాజరై, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, "సర్వేయర్లు తమ ధ్రువపత్రాలను సకాలంలో సమర్పించి, మంగళవారం ప్రారంభమయ్యే శిక్షణలో తప్పకుండా పాల్గొనాలి. భూమి హక్కుల పరిరక్షణకు నిష్టతో పని చేయాలి" అని పిలుపునిచ్చారు. మొత్తం 52 రోజులపాటు ఈ శిక్షణ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరి రెడ్డి, సర్వే ల్యాండ్ రికార్డ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎడి శ్రీనివాస్, డిప్యూటీ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ బలరాం, డివిజినల్ ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సత్యమ్మ, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

**అలియాబాద్ వరి కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్ బృందం**

**... రైతుల సమస్యలపై అధికారులతో సమీక్ష – నిల్వల పరిస్థితులపై అధ్యయనం**

శామీర్‌పేట మండలం అలియాబాద్ గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి తన బృందంతో కలిసి పరిశీలించారు. తహసీల్దార్ యాదగిరి రెడ్డి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ఆఫీసర్‌తో (ఎఏఓ) కలిసి రైతులతో మాట్లాడి, కొనుగోలు ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ధాన్య నిల్వల పరిస్థితులు, వనరులపై సమీక్ష చేపట్టారు.

**అంకుశాపూర్‌లో ధాన్యం కేంద్రాన్ని తనిఖీ చేసిన సివిల్ సప్లై డీఎం సుగుణబాయి**

ఘట్‌కేసర్ మండలంలోని అంకుశాపూర్ గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సివిల్ సప్లై శాఖ డిస్ట్రిక్ట్ మేనేజర్ సుగుణబాయి సోమవారం సందర్శించారు. రైతులతో మాట్లాడి, తడిపడిన ధాన్యాన్ని మార్కెట్‌లోకి తీసుకురావద్దని హెచ్చరించారు. తేమ వల్ల వచ్చే నష్టాలను నివారించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుడు

# తుంకి రమేష్ పరామర్శ

## రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేత


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న తుంకి రమేష్

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 26):**
శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామం ఇందిరమ్మ కాలనీ కి చెందిన పడాల సింహాచలం మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న శామీర్ పేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తుంకి రమేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి,రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.
**తుంకి రమేష్ మాట్లాడుతూ....**
వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు ఆదుకొని మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. గ్రామంలో ఎవరికైనా ఎలాంటి ఆపద వచ్చినా సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడూరి నర్మదా,తుంకి స్వామి, కాలనీవాసులు గంగిరెడ్డి, రాజేందర్, దాస్ సందీప్ పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న ఫోన్ అందజేత




కొడంగల్, మేజర్ న్యూస్ (మే 26): కొడంగల్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఫోన్ ఇటీవలే చోరికి గురైంది. దీంతో కొడంగల్ పోలీస్టేషన్‌లో శ్రీనివాస్ ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ యాప్ ద్వారా దర్యాప్తు చేపట్టిన పోలీసులు పోగొట్టుకున్న ఫోన్‌ను గుర్తించారు. సోమవారం స్థానిక పోలీసస్టేషన్‌లో ఎస్ఐ జీవి.సత్యనారాయణ ఆదేశానుసారం బాధితుడికి పోలీసులు చంద్రశేఖర్ పండిట్, బలరాం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు కొండంత అండ..

## మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (మే 26):**
ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు కొండంతా అండని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు.
సోమవారం మూడు చింతలపల్లి మండలం అద్రాస్ పల్లి గ్రామానికి చెందిన లక్ష్మికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 55 వేల ఐదు వందల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ....
ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా స్థానిక నాయకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దె మర్రి గ్రామ బీఆర్ఎస్ నాయకులు సంజీవ యాదవ్ పాల్గొన్నారు.



# కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

## సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య

మంచాల, మేజర్ న్యూస్ (మే 26) : ఈ నెల 30న ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చేపట్టనున్న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని అస్మత్‌పూర్ గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని కేందంరంలోని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని మండిపడ్డారు. ఉపాధి హామీ పనికి రోజుకు రూ. 600 కూలీ ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని, పని ప్రదేశంలో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలని అన్నారు. కొలతల ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ సమస్యల పరిష్కారం కోసం జరిగే కలెక్టర్ కార్యాలయ ముట్టడిలో వ్యవసాయ కూలీలు, రైతులు, కార్మికులు అన్ని వర్గాల ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కాళ్ల జంగయ్య, నాయకులు బక్కతట్ల కొమరయ్య, ఉపాధి కూలీలు తదితరులు ఉన్నారు.



ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకుంటున్న రావుల జంగయ్య

ఆర్కపల్లి రేషన్‌డీలర్‌పై చర్యలకు

# ప్రజావాణిలో ఫిర్యాదు



ప్రజావాణిలో దరకాస్తు చేస్తున్న బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండలాధ్యక్షులు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26): కులమతాలు, రాజకీయ పార్టీలకు అతీతంగా వ్యవహరించాల్సిన మాడ్గుల మండలం ఆర్కపల్లి రేషన్ డీలర్ ఇటీవల మండల పరిధిలోని జర్పుల తాండ గ్రామపంచాయతిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగులు పంపణిచేసి ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేసినట్లు బిఆర్ఎస్ ఎస్టీసెల్ మండల అధ్యక్షులు జర్పుల విజయ్‌కుమార్ నాయక్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన సదరు డీలర్‌పై చర్యలకు ఇప్పటికే మాడ్గుల తహసీల్దార్‌కు ఫిర్యాదుచేయగా సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు సంబంధితశాఖల అధికారులు వెంటనే స్పందించి ఆర్కపల్లి రేషన్‌షాపు డీలర్‌పై చర్యలు చేపట్టాలని విజయ్‌కుమార్ నాయక్ కోరారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్


- కులమతాలకు అతీతంగా అన్నివర్గాల పిల్లల ఉజ్వళభవిష్యత్తును కాంక్షించి ఖానాపూర్‌లో యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వ శ్రీకారం
- నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి అహర్నిషలు కృషి
- నియోజకవర్గ వ్యాప్తంగా 8 సబ్‌స్టేషన్లలో మాడ్గుల మండలంలోని కలకొండ, కొత్త బ్రాహ్మణపల్లి 33/11 కెవి ఉకేంద్రాల నిర్మాణం : మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి



సభలో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

**మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 26):** పేద, మధ్యతరగతివర్గాల పిల్లలకు కార్పొరెట్ పాఠశాలలకు ధీటుగా విద్యనందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియన్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి అన్నారు. కులమతాలకు అతీతంగా విద్యార్థులంతా ఒక్కచోటనే చదువుకునేందుకు వీలుగా నిర్మించబడే ఈ పాఠశాలను కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామసమీపంలో నిర్మించేలా కృషిచేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి మంజూరుచేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఖానాపూర్ సమీపంలోని నాగేష్ ఫంక్షన్‌హాల్లో సోమవారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 9యేండ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్థవ్యస్థంగా మారి లక్షల కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాగా యేడాదిన్నర కాంగ్రెస్ ప్రజాపాలనలో ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన హామిలను సమర్థవంతంగా అమలుచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేయగా కల్వకుర్తి నియోజవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి అధనంగా వెయ్యి ఇండ్లు మంజూరుచేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని ఒప్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజలంతా కృతజ్ఞతలు తెలుపాలన్నారు. మాడ్గుల మండలంలోని కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాలలో గతకొన్నేండ్ల కిందట మంజూరైన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణాన్ని గ త బిఆర్ఎస్ ప్రభుత్వం భూమిపూజకే పరిమితం చేయగా ఆయా సబ్‌స్టేషన్లతో పాటు నియోజకవర్గంలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి మండలాల పరిధిలో మరో 6 సబ్‌స్టేషన్ల మంజూరుకు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవచూపి సఫలీకృతులైనట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. కేవలం యేడాదిన్నర కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభ్యున్నతికై సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుచేస్తూ అన్నివర్గాల మన్ననలు పొందుతున్నదని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ మద్ధతు అభ్యర్థులను గెలిపించుకొని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎమ్మెల్యే కసిరెడ్డికి కానుకగా ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటి ఉపాధ్యక్షులు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, ఆర్కపల్లి మాజీ సర్పంచ్, డిసిసి కార్యదర్శి ఏర్పుల జంగయ్య, కలకొండ మాజీ సర్పంచ్ గొరెర రవీందర్‌రెడ్డి, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె రాములు), మాడ్గుల విజయ డైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి, కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు , సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ మాజీ అధ్యక్షులు దండు శేఖర్‌గౌడ్, ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మాడ్గుల మండల మాజీ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూకుట్ల జంగయ్య, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, మసున విష్ణునేత , నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతి సిబ్బంది కుమార్తె వివాహానికి మాజీ సర్పంచ్ ఆర్థిక సహాయం



పంచాయతి సిబ్బంది కుమార్తే వివాహానికి ఆర్థిక సహాయం అందిస్తున్న మాజీ సర్పంచ్

మహేశ్వరం, మేజర్‌న్యూస్ (మే 26): మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామపంచాయతి పంచాయతి సిబ్బంది లాచులూరు మల్లయ్య కుమార్తె వివాహానికి గ్రామ మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా కబడ్డీ చైర్మన్ మద్ది కర్ణాకర్ రెడ్డి 25వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు సోమవారం మాజీ వార్డుసభ్యులు, నాయకులు ఏనుగుల రాములు, ఏనుగుల విష్ణు,, మంచాల రాజు, ఎండి మహబూబ్, బూడిద శ్రీనివాస్‌గౌడ్, ఏనుగుల రాజుతో కలిసి పంచాయతి సిబ్బంది మల్లయ్యకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థుల ఆరోగ్యపరిరక్షణకు అహర్నిషలు పాటుపడే పంచాయతి కార్మికులకు ప్రతి ఒక్కరు అండగా నిలువాలని, తమ గ్రామపంచాయతిలో సేవలందిస్తున్న లాచులూరు మల్లయ్య తన కుమార్తె వివాహానికి తోచినవిధంగా తోడ్పాటునిచ్చినట్లు తెలిపారు. మల్లయ్యకు ఆర్థిక సహాయం అందజేత సమయంలో పంచాయతి కార్మికులు, గ్రామస్థులు ఉన్నారు.

## రైతు సేవా సహకార సంఘం ద్వారా

# విత్తనాల పంపిణీ



బాలాపూర్ మేజర్ న్యూస్(మే 26): భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘం నుండి బీపీటీ విత్తనపు వడ్లను సోమవారం బ్యాంక్ చైర్మన్ పంపిణీ చేశారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్గుల్ గ్రామంలో ది భాగ్యనగర సేవా సహకార సంఘం బిపిటి విత్తనపు వడ్లను బ్యాంకు డైరెక్టర్లు తో పాటు చైర్మన్ మరి నర్సింహారెడ్డి చేతుల మీదగా రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ రైతు సేవా సహకార సంఘ డైరెక్టర్ పుల్లారెడ్డి, సంఘం సెక్రటరీ పిండి నారాయణరెడ్డి, లు కలిసి రైతు మర్రి లింగారెడ్డికి విత్తనపు వడ్ల బ్యాగును అందజేశారు.

# పంట మార్పిడితోనే అధిక ఆదాయం...

● శాస్త్రవేత్తలు డా. సి.హెచ్. అనురాధ, డా. బి. లక్ష్మీ ప్రసన్న ● కేశ్వాపూర్‌లో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం

**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మే 26):**
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం మూడుచింతలపల్లి మండలం కేశ్వాపూర్ గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. తక్కువ యూరియా వాడకం ద్వారా సాగు ఖర్చు తగ్గించుకోవచ్చని, అవసరమైతే మాత్రమే రసాయనాల వినియోగంతో నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వివరించారు. రశీదులు భద్రంగా ఉంచడం ద్వారా కష్టకాలంలో నష్టపరిహారం పొందడం సులభమవుతుందని సూచించారు.
సాగునీటిని సంరక్షించటం ద్వారా భావితరాలకు భద్రంగా అందించవచ్చని తెలిపారు. పంట మార్పిడిని పాటించడం వల్ల సుస్థిర ఆదాయం సాధ్యమవుతుందని, చెట్లు పెంచి పర్యావరణాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని


కార్యక్రమంలో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డా. చి. అనురాధ, డా. బి. లక్ష్మీ ప్రసన్న, వ్యవసాయ విస్తరణ అధికారి వి. లక్ష్మణ్ గౌడ్, విద్యార్థినులు కె. రోహిత, వి. శిరీష, రైతు సమితి అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, మాధవీలత పాల్గొన్నారు. అలాగే గ్రామంలోని రైతులు, మహిళా రైతులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో బీటీ రోడ్డు నిర్మాణం..

దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి

**దోమ, మేజర్ న్యూస్ (మే 26):**
పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సహకారంతో ప్రతి రోడ్డు బీటీ రోడ్డు గా నిర్మాణం చేస్తామని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి అన్నారు. సోమవారం దోమ మండల గొన్య నాయక్ తాండ గ్రామపంచాయతీ పరిధిలో పిడబ్ల్యూ డి రోడ్డు నుండి పోచం బండ తండా (గొన్య నాయక్ తాండనుండి) ఎస్ టి ఎస్ డి ఎఫ్ నిధుల నుండి ఒక కోటి 26 లక్షలు నిర్మాణ పనులను దోమ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రోడ్డు నాణ్యత పనులను పర్యవేక్షించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ దోమ మండల పరిధిలోని అన్ని తండాలకు బిటి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని వారికి సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల అవసరాలకు తిరుచెందుకు నిరంతరం కృషి చేస్తుందని ఆయన ఈ




సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు నాయక్, దోమ మండలం మాజీ వైస్ ఎంపీపీ బంగ్లా యాదయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, గుణ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్ నాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీనివాస్, మోత్కూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్, రఘు, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం...

- ఆ ఈడు పిల్లల్ని స్కూల్‌కు రప్పించడమే లక్ష్యంగా జూన్ 3 నుంచి బడిబాట



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 26:-** రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, బడి ఈడు పిల్లలందరికీ మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా సర్కారు ఏటా బడిబాట కార్యక్రమం నిర్వహిస్తోంది. ప్రస్తుతం వేసవి సెలవులు ఉండటంతో మరో రెండు వారాల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 3న బడిబాట కార్యక్రమం ప్రారంభంకానుంది. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 3 నుంచి 19 వరకు చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను తెలియజేయనున్నారు. ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తూ సామూహిక అక్షరాభ్యాసం, బాలికా విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠాశాలలకు తీసుకురావటమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని తలపెట్టారు.చదువుకు దూరమైన పిల్లలను తిరిగి పాఠశాలలకు రప్పించడమే ప్రథమ ఎజెండాగా రూపొందిన బడిబాడ కార్యక్రమం జూన్ 3న ప్రారంభంకానుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేయనున్నారు. బడి ఈడు ఉండి చదువుకు దూరమైన విద్యార్థులను తిరిగి బడుల్లో చేర్చేందుకు సర్కారు షెడ్యూల్ నిర్ణయించింది. 2025-26 విద్యా సంవత్సరానికి గాను జూన్ 3 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించనున్నట్టు సర్కారు ప్రకటించింది. ఈ మేరకు జిల్లా విద్యా శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. కార్యక్రమంలో బడి వయసు పిల్లలను గుర్తించి దగ్గర్లోని పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి పాఠశాలలను బలోపేతం చేయనున్నట్లు నిర్ణయించింది. ఇందులో కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, మండల పరిషత్ అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీలక పాత్ర పోషించవలసిన ఆవశ్యకత......




**ప్రొఫెసర్ జయశంకర్... బడిబాట సన్నాహక సమావేశం .**
**ప్రధానోపాధ్యాయులు నాగప్ప**
తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి హనుమాన్ దేవాలయం సమీపంలో సోమవారం యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు నాగప్ప ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సన్నాహక సమావేశం నిర్వహించారు గ్రామంలోని బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా గ్రామంలోని పెద్దలు పిల్లల తల్లిదండ్రులు వివిధ శాఖలలో పనిచేస్తున్న ఆశ అంగన్వాడీ టీచర్లు సహకరించాలని పేర్కొన్నారు బడిబాట కార్యక్రమం 3 జూన్ నుండి ప్రారంభం చేయనున్నట్లు పేర్కొంటూ జూన్ 3 నుండి ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ బడేడు పిల్లలను బడిలో చేర్పించే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్ లింగారెడ్డి, రామలింగేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ ప్రవీణ్ గౌడ్పి పి. రాములు సిఆర్పి దేవప్ప, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్ వివిధ శాఖల పనిచేస్తున్న అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం..

డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 26)**
ఆలయాల నిర్మాణానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి పేర్కొన్నారు. చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి ఆలయ కమిటీ సభ్యులకు రూ.5వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఆలయాలను నిర్మించడం ద్వారా ఆధ్యాత్మిక శోభ నెలకొని ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోస్గి వెంకటయ్య, మొగులయ్య, యాదయ్య, నర్సిములు, బన్నీ, భవాని కుమార్, గణేష్ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలి

కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్



**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మే 26)**
ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉండాలని కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్ పేర్కొన్నారు. చౌడపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.5 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఆలయాలను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీనివాస్ ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు కోస్గి వెంకటయ్య, మొగులయ్య, యాదయ్య, నర్సిములు, బన్నీ, భవాని కుమార్, గణేష్, వెంకట్ తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

మండల విద్యాధికారి వెంకట్



**దోమ, మేజర్ న్యూస్ (మే 26):**
ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి వెంకట్ అన్నారు. దోమ మండల పరిధిలో పెద్దతండాలో బడి బాట నిర్వహించారు. విద్యాధికారి మాట్లాడుతూ... విద్యార్థులను స్థానిక పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అదే విధంగా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన జరుగుతుందని,ఇందుకు గాను ఐదు కంప్యూటర్ లు, ప్రింటర్ ,ప్రొజెక్టర్ లను ప్రభుత్వం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో కిష్టాపూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లాల్య నాయక్,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.గోపాల్, చైర్మన్ బుజ్జి బాయి,సి ఆర్ పి రెడ్యా నాయక్ ,కిరణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంబాపూర్ పెద్ద చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

- పత్తాలేని ఇరిగేషన్ అధికారులు
- పిర్యాదులు చేసిన పట్టించుకోని రెవెన్యూ అధికారులు
- అక్రమ మట్టి దళారులకు అడ్డాలుగా మారిన చెరువులు



చెరువులో అక్రమ మట్టి తవ్వకాలతో పెద్ద పెత్త గుంతలు పడిన దృశ్యం

**పెద్దేముల్ , మేజర్‌న్యూస్( మే 26):** చెరువులు – కుంటలల్లో అక్రమ మట్టి( మేరం) తవ్వకాలు జరుగుతున్నాయని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. పెద్దేముల్ మండల మంబాపూర్ పెద్ద చెరువు, సంగం చెరువుల్లో కొంత మంది మేరం తవ్వకాలు చేసి బహిరంగంగా విక్రయాలు చేస్తున్న ఎవరు పట్టించుకోక పోవడం ఎంత వరకు న్యాయమంటు న్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ అధికారులకు పిర్యాదులు చేస్తే స్పందించక పోవడం, రెవెన్యూ అధికారులకు సమాచారం అందచేస్తే పట్టించుకోక పోవడంతో అక్రమ మట్టి వ్యాపారం జోరందుకుం దని మంబాపూర్ గ్రామ ప్రజలు అంటున్నారు. అధికారుల అండదండలతో మంబాపూర్, పెద్దేము ల్ చెరువులల్లో అక్రమ మట్టి వ్యాపారం జగుతుంద ని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. మంబాపూ ర్ పెద్ద చెరువుల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరుపడంతో పెద్ద పెద్ద గుంతలు పడి వర్షాకాలంలో ప్రమాదాలు చరిగే ఆస్కారం అందని రైతులు అంటున్నారు. అంతేగాకుండా మరి కొంత మంది హిటాచీల ద్వార టిప్పరులతో పగలు పంట పోలాల కు నల్ల మట్టి తవ్వకాలు జరుపడం, రాత్రి సమయ ంలో ఇటుక బట్టీలకు బహిరంగంగా మట్టి తరలిస్తు న్న ఎవరు పట్టించుకోవడం లేదని రైతులు మండి పడుతున్నారు. కొంత మంది రైతులు పంట పోలాలకు మట్టి అనుమతులు ఇవ్వాలని అడగితే ఇరిగేషన్ అధికారులు సమయానికి అందుబాటుల్లో ఉండటం లేదని పెద్దేముల్, మంబాపూర్, తింసాన్ పల్లితో పాటు పలు గ్రామాల రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పెద్దేముల్ పెద్ద చెరువుల్లో గత వారం రోజుల నుండి నల్ల మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను అరికట్టాలని, రైతుల పోలాలకు వేసుకునేందుకు నల్ల మట్టి అనుమతులు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

శంషాబాద్ స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో

# ర్వేయర్‌ల శిక్షణ శిబిరం



**శంషాబాద్ మేజర్ న్యూస్ (మే 26):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిటిల్మెంట్స్ మరియు భూ రికార్డుల శాఖ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నూతన సర్వేయర్ ల శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెత్తం 437 మంది గాను 402 మంది సర్వేయర్లు హాజరుకాగా... 35 మంది గైర్హాజర్ అయ్యారు. హాజరైన వారి సర్టిఫికెట్లు పరిశీలించారు. విధివిధానాలపై అవగా హన శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఎమ్మార్వో సీనియర్ సర్వేయర్ ఆఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి తహశీల్దార్‌పై చర్యలు తీసుకోండి

- కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన ఎన్నారం గ్రామస్తులు



కలెక్టరేట్ ముందు వివరాలు వెల్లడిస్తున్న బాధితులు

వికారాబాద్ మేజర్ న్యూస్ (మే 26 ): తమ భూమి తమ ప్రమేయం లేకుండా ఇతరుల పేరుపై బదిలీ చేసిన తాసిల్దార్ పై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఎన్నారం గ్రామ భూ బాధితులు కొండాపురం సునంద, ఈశ్వరమ్మ, నర్సింహులు ప్రియాంక సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు ఫిర్యాదులో పేర్కొంటూ....పిర్యాదు దారుల ముత్తతా కొండాపురం శివయ్య ఎన్నారం గ్రామస్తులు. 1950 సంవత్సరంలో గ్రామంలోని కర్ణం వారి వద్ద జీతగాడిగా పని చేశారని,ఆ సమయంలో సర్వే నంబర్ 35,36లో గల వ్యవసాయ భూమి 4 ఎకరాల 39 గుంటలు తమ ముత్తతా కు దానం చేశారని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు వారసులమైన తాము సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు చెప్పారు. అయితే గత సంవత్సరం అక్టోబర్ 10న మా భూమిలోని 2 ఎకరాల 10 గుంటల భూమిని తమ ప్రమేయం లేకుండానే తమ గ్రామస్తుని పేరు పై పట్టా చేశారని అన్నారు. తమ గ్రామ మాజీ సర్పంచ్ భర్త దశరథ్ గౌడ్ , తహసీల్దార్ కుమ్మక్కై తమ భూమిని ఖాజేశారని తెలిపారు. ఇదే విషయమైన తహసీల్దారుని ప్రశ్నించగా తమన్ బెదిరింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. దాదాపు ఐదు నెలల పటు తహసీల్దార్ చుట్టూ తిరిగామని కానీ అతను తమకు న్యాయం చేయలేదని తెలిపారు. ప్రధానంగా తహసీల్దార్ దౌర్జన్యంగా తమ భూమిని ఇతరుల పేరు మీదకు పట్టా చేసాడని మండిపడ్డారు. తమ ప్రమేయం లేకుండా పట్టా చేసిన తహశీల్దార్ పై చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు.తమ భూమిని తమకు ఇప్పించి న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు.

పంచవటి కాలనీ, గో గ్రీన్ కాలనీ

# అక్రమ కట్టడాలు కూల్చివేత...



**మణికొండ మేజర్ న్యూస్ (మే 26):** అక్రమ కట్టడాలు కడితే ఉపేక్షించేది లేదు అని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు మణికొండ మున్సిపల్‌లోని పంచవటి కాలనీ, గో గ్రీన్ కాలనీలోని అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్‌లోని మరికొన్ని కాలనీలు బాయూద్ కాలనీ, పాషా కాలనీ, భారత్ నగర్, డాలర్ హిల్స్, ఫ్రెండ్స కాలనీ, కుందన్ నగర్, ఖులి కుతుబ్ షా కాలనీ నుండి అనేక పిర్యాదులు వస్తున్నాయని త్వరలో వాటిని కూడా పరిశీలించి కూల్చివేతలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాక్‌కు బుద్ధి చెప్పిన భారత్ ఆర్మీ



**ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే26)**
ఆపరేషన్ సింధూర్ పేరుతో పాక్ పై దాడి చేసి ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసి భారత్ ఆర్మీ సత్తా ఏమిటో ప్రపంచానికి తెలిసిందని జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి చెప్పారు. సోమవారం ఆమనగల్లు లో దేశ రక్షణ కోసం ప్రాణాలను తృణప్రాయంగా తీసుకున్న సైనికుల ధైర్యానికి సెల్యూట్ చేస్తూ తిరంగా యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం జోలికి వస్తే ఏం జరుగుతుందో అందరికీ తెలిసేలా చేసిన ఘనత భారత్ ఆర్మీకి దక్కుతుందన్నారు. దేశ శౌర్య పరాక్రమాలను ఘనంగా చాటిన త్రివిధ దళాలకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న తిరంగా యాత్రకు ప్రజల నుండి వస్తున్న మద్దతు అమోఘమని, స్వచ్ఛందంగా యాత్రలో పాల్గొంటున్న ప్రజలకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు హరిప్రసాద్,రాంపాల్ నాయక్, దుర్గయ్య, విక్రం రెడ్డి, పద్మ అనిల్, లక్ష్మణ్ , నరసింహ, భరత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పురస్కరించుకొని

# గౌతాపూర్‌లో చెక్ పోస్ట్ ఏర్పాటు...

- ఆవులు, లేగ దూడల సామూహిక వధ జరిగితే చట్ట రిత్యా నేరం
- వారిపై కఠిన చర్యలు ఎస్సై విట్టల్ రెడ్డి వెల్లడి



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 26:-** బక్రీద్ పండుగ సందర్భంగా కరణ్ కూట్ పోలీస్ స్టేషన్ పరిధిలోఆవులు, లేగ దూడల సామూహిక వధ జరిగితే అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి హెచ్చరించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జంతువు వధ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఎవరు సామూహిక వధ కోసం పశువులను అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు అంతేకాకుండా రాత్రి వేళలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆవులను లేగలను అక్రమ రవాణా చేస్తారని ఉద్దేశంతో గౌతాపూర్ సమీపంలో చెక్పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది జరిగిందన్నారు ఈనెల 7 వరకు అవుట్ చెక్ పోస్ట్ కొనసాగిస్తామని తెలిపారు .

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు

# వీరేందర్ రెడ్డి తల్లి స్వర్గస్తులు



**తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ మే 26:-**
తాండూరు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు (సిరిగిరి పెట్ వీరేందర్ రెడ్డి తల్లి), (మాజీ వైస్ ఎంపీపీ స్వరూప వెంకటరామిరెడ్డి అత్తమ్మ) సిరిగిరి పెట్ నర్సమ్మ స్వర్గస్తులయ్యారు నేడు తాండూరు మండలం స్వగ్రామం కోట బాస్ పల్లి గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు.